12-11-2023 ప్రాత:మురళి ఓంశాంతి "అవ్యక్త బాప్ దాదా" రివైజ్ 22-03-96 మధువనం

"బ్రాహ్మణ జీవితము యొక్క పర్సనాలిటీ - అన్ని ప్రశ్నల నుండి అతీతముగా సదా ప్రసన్నచిత్తులుగా ఉండటము"

ఈ రోజు సర్వ ప్రాప్తుల దాత, బాప్ దాదా తమ సర్వ ప్రాప్తి స్వరూప పిల్లలను చూస్తున్నారు. బాప్ దాదా ద్వారా ప్రాప్తులైతే ఎన్నో కలిగాయి, ఒకవేళ వాటిని వర్ణన చేస్తే చాలా ఉన్నాయి, కానీ పెద్ద లిస్టు చెప్పేందుకు బదులుగా 'ఈ బ్రాహ్మణ జీవితంలో అప్రాప్తి అనే వస్తువేదీ లేదు' అని వర్ణన చేస్తారు. కావున బాప్ దాదా చూస్తున్నారు - ప్రాప్తులైతే చాలానే ఉన్నాయి, పెద్ద లిస్టు ఉంది కదా! మరి ఎవరికైతే సర్వ ప్రాప్తులు ఉన్నాయో, దానికి గుర్తుగా ప్రత్యక్ష జీవితంలో ఏమి కనిపిస్తుంది - అది తెలుసు కదా? సర్వ ప్రాప్తులకు గుర్తు - సదా వారి ముఖము మరియు నడవడికలో ప్రసన్నత యొక్క పర్సనాలిటీ కనిపిస్తుంది. పర్సనాలిటీయే ఎవరినైనా ఆకర్షిస్తుంది. కనుక సర్వ ప్రాప్తులకు గుర్తు - ప్రసన్నతా పర్సనాలిటీ, దీనిని సంతుష్టత అని కూడా అంటారు. కానీ ఈ రోజుల్లో ముఖంలో ఏదైతే ప్రసన్నత యొక్క మెరుపు కనిపించాలో, అది కనిపించటం లేదు. అప్పుడప్పుడు ప్రసన్నచిత్తులుగా మరియు అప్పుడప్పుడు ప్రశ్నచిత్తులుగా ఉంటున్నారు. రెండు రకాలవారు ఉన్నారు, ఒకరేమో - కొద్దిగా ఏదైనా పరిస్థితి రాగానే - ఎందుకు, ఏమిటి, ఎలా, ఎప్పుడు... అని ప్రశ్నచిత్తులవుతారు. ఇటువంటివారు ప్రశ్నచిత్తులు. మరియు ప్రాప్తి స్వరూపులు సదా ప్రసన్నచిత్తులుగా ఉంటారు. వారికి ఎప్పుడూ ఏ విషయంలోనూ ప్రశ్నలు ఉండవు ఎందుకంటే సర్వ ప్రాప్తులతో సంపన్నంగా ఉంటారు. కావున - ఈ ఎందుకు, ఏమిటి అనేవి ఏవైతే ఉన్నాయో, ఇవి అలజడి కలిగించేవి. ఎవరైతే సంపన్నంగా ఉంటారో, వారిలో అలజడి ఉండదు. ఎవరైతే ఖాళీగా ఉంటారో, వారిలో అలజడి ఉంటుంది. కావున మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి - నేను సదా ప్రసన్నచిత్తముగా ఉంటున్నానా? అప్పుడప్పుడు కాదు, సదా? 10 సంవత్సరాల వారు సదా ఉంటున్నారా లేక ఉండటం లేదా? అవును అని అనటం లేదు, ఆలోచిస్తున్నారా? ఒకవేళ ప్రసన్నత తక్కువైతే, దానికి కారణము - ప్రాప్తి తక్కువగా ఉండటము మరియు ప్రాప్తి తక్కువగా ఉండటానికి కారణము - ఏదో ఒక కోరిక. కోరికకు పునాది - ఈర్ష్య మరియు అప్రాప్తి. చాలా సూక్ష్మమైన కోరికలు అప్రాప్తి వైపుకు లాగుతాయి, మళ్ళీ రాయల్ రూపంలో ఏమంటారంటే - నాకు కోరిక లేదు, కానీ ఇలా జరిగితే మంచిగా ఉంటుంది. కానీ ఎక్కడైతే అల్పకాలికమైన కోరిక ఉంటుందో, అక్కడ మంచి అనేది జరగదు. కావున చెక్ చేసుకోండి - జ్ఞానం యొక్క జీవితంలో, జ్ఞానానికి సంబంధించిన రాయల్ రూపంలోని కోరికలైనా, పెద్ద-పెద్ద కోరికలైనా, పెద్ద-పెద్ద కోరికలు ఇప్పుడు సమాప్తమైపోయాయి అని గమనించటం జరిగింది కానీ రాయల్ కోరికలు, జ్ఞానం లభించిన తర్వాత సూక్ష్మ రూపంలో ఇంకా ఉన్నాయి, వాటిని చెక్ చేసుకోండి ఎందుకంటే బాప్ దాదా ఇప్పుడు పిల్లలందరినీ తండ్రి సమానంగా సంపన్నంగా, సంపూర్ణంగా తయారుచేయాలని అనుకుంటున్నారు. ఎవరి పట్లనైతే ప్రేమ ఉంటుందో, వారి సమానంగా అవ్వటము అనేది కష్టమైన విషయమేమీ కాదు.

మరి బాప్ దాదా పట్ల అందరికీ చాలా ప్రేమ ఉందా లేక ప్రేమ ఉందా? (చాలా ప్రేమ ఉంది) పక్కాయేనా? మరి ప్రేమ వెనుక త్యాగం చేయటము లేక పరివర్తన చేయటము ఏమైనా పెద్ద విషయమా? (కాదు). మరి పూర్తిగా త్యాగం చేసారా? బాబా ఏదైతే చెప్తున్నారో, బాబా ఏదైతే కోరుకుంటున్నారో, అది చేసారా? సదా చేసారా? అప్పుడప్పుడు చేస్తే దానితో పని అవ్వదు. సదాకాలిక రాజ్య భాగ్యాన్ని ప్రాప్తి చేసుకోవాలా లేక అప్పుడప్పుడు ఉండే రాజ్య భాగ్యాన్నా? సదాకాలికమైనది కావాలి కదా? కనుక సదా ప్రసన్నత ఉండాలి, మరే ఇతర భావము ముఖంపై లేక నడవడికలో కనిపించకూడదు. అప్పుడప్పుడు అంటూ ఉంటారు కదా - ఈ రోజు అక్కయ్యగారి మూడ్ లేక అన్నయ్యగారి మూడ్ వేరేలా ఉంది అని. ఈ రోజు నా మూడ్ వేరేలా ఉంది అని మీరు కూడా అంటారు. మరి దీనిని ఏమంటారు? సదా ప్రసన్నత ఉన్నట్లా? చాలా మంది పిల్లలు ప్రశంస ఆధారంగా ప్రసన్నతను అనుభవం చేస్తారు కానీ ఆ ప్రసన్నత అల్పకాలికమైనది. ఈ రోజు ఉంటుంది, మళ్ళీ కొద్ది సమయం తర్వాత సమాప్తమైపోతుంది. కనుక ఇది కూడా చెక్ చేసుకోండి - నా ప్రసన్నత ప్రశంస ఆధారంగానైతే లేదు కదా? ఏ విధంగానైతే ఈ రోజుల్లో ఇల్లు కట్టే సమయంలో, సిమెంట్ లో ఇసుక శాతాన్ని ఎక్కువ వేస్తారు, కలిపేస్తారు. ఇది కూడా అలాంటిదే, పునాది మిక్స్ అయి ఉంది, యథార్థంగా లేదు. కావున కాస్త ఏదైనా పరిస్థితి అనే తుఫాను వచ్చినా లేక ఏ రకమైన అలజడి కలిగినా, అది ప్రసన్నతను సమాప్తం చేసేస్తుంది. మరి మీ పునాది ఇలా అయితే లేదు కదా?

బాప్ దాదా ఇంతకుముందు కూడా వినిపించారు, ఇప్పుడు మళ్ళీ అండర్ లైన్ చేస్తున్నారు - రాయల్ రూపంలో కోరిక

యొక్క స్వరూపము - పేరు, గౌరవము మరియు ప్రతిష్ఠ. సేవలో పేరు లభించాలి అని సేవను ఆధారంగా తీసుకుంటారు. కానీ ఎవరైతే పేరు కోసం సేవ చేస్తారో, వారికి - చాలా మంచి సేవాధారులు, చాలా బాగా ఆకర్షించేవారు అని అల్పకాలికంగా పేరు వస్తుంది, కానీ పేరు ఆధారంగా సేవ చేసేవారి యొక్క పేరు ఉన్నత పదవిలో వెనుకకు వెళ్ళిపోతుంది ఎందుకంటే పచ్చి ఫలాన్ని తినేసారు, అది ఇంకా ముగ్గలేదు. కనుక ఇక ముగ్గిన ఫలాన్ని ఎక్కడ తింటారు, పచ్చిగానే తినేసారు. ఇప్పుడిప్పుడే సేవ చేసారు, ఇప్పుడిప్పుడే పేరు పొందారు అంటే అది పచ్చి ఫలము. సేవనైతే నేను చాలా చేసాను, సేవకు నిమిత్తంగా అందరికన్నా ఎక్కువగా నేనే ఉన్నాను అంటూ కోరిక పెట్టుకున్నట్లయితే, ఇది పేరు ఆధారంగా సేవ చేసినట్లు - ఇటువంటివారిని పచ్చి ఫలం తినేవారు అని అంటారు. మరి పచ్చి ఫలంలో శక్తి ఉంటుందా? నేను సేవ చేసాను కనుక సేవ రిజల్టుగా నాకు గౌరవం లభించాలి అని అనుకుంటారు. ఇది గౌరవము కాదు, ఇది అభిమానము. ఎక్కడైతే అభిమానము ఉంటుందో, అక్కడ ప్రసన్నత ఉండదు. అన్నింటికన్నా పెద్ద గౌరవముగా - బాప్ దాదా హృదయంలో గౌరవాన్ని ప్రాప్తి చేసుకోండి. ఆత్మల హృదయంలో ఒకవేళ గౌరవము లభించినా కానీ ఆత్మ స్వయమే తీసుకునేటువంటిది, ఆత్మ మాస్టర్ దాత, అంతేకానీ దాత కాదు. కనుక గౌరవం కావాలనుకుంటే సదా బాప్ దాదా హృదయంలో మీ గౌరవాన్ని ప్రాప్తి చేసుకోండి. ఈ రాయల్ కోరికలన్నీ ప్రాప్తి స్వరూపులుగా అవ్వనివ్వవు, అందుకే ప్రసన్నతా పర్సనాలిటీ సదా ముఖము మరియు నడవడికలో కనిపించదు. ఏ పరిస్థితిలోనైనా ప్రసన్నత యొక్క మూడ్ మారిపోయిందంటే దానిని సదాకాలికమైన ప్రసన్నత అని అనరు. బ్రాహ్మణ జీవితము యొక్క మూడ్ - సదా చియర్ ఫుల్ గా మరియు కేర్ ఫుల్ గా(హర్షితముగా మరియు జాగ్రత్తగా) ఉండటము. మూడ్ మారిపోకూడదు. తర్వాత రాయల్ రూపంలో ఏమంటారంటే - ఈ రోజు నాకు చాలా ఏకాంతము కావాలి. ఎందుకు కావాలి? ఎందుకంటే సేవ నుండి మరియు పరివారం నుండి పక్కకు తప్పుకోవాలని అనుకుంటారు. కానీ అనడమేమో - శాంతి కావాలి, ఏకాంతము కావాలి, ఈ రోజు నా మూడ్ ఇలా ఉంది అని అంటారు. మూడ్ ను మార్చుకోకండి. కారణం ఏదైనా కానీ మీరు కారణాన్ని నివారణ చేసేవారా లేక కారణంలోకి వచ్చేవారా? మీరు నివారణ చేసేవారు. కాంట్రాక్ట్ ఏమి తీసుకున్నారు? మీరు కాంట్రాక్టర్ కదా? మరి ఏ కాంట్రాక్ట్ తీసుకున్నారు? ప్రకృతి యొక్క మూడ్ ను కూడా మారుస్తాము అన్న కాంట్రాక్ట్ ను తీసుకున్నారు. ప్రకృతిని కూడా మార్చాలి కదా? మరి ప్రకృతిని పరివర్తన చేసేవారు తమ మూడ్ ను పరివర్తన చేసుకోలేరా? మూడ్ మారుతుందా, లేదా? అప్పుడప్పుడు మారుతుందా? అప్పుడు, సాగరం తీరానికి వెళ్ళి కూర్చుంటాను అని అంటారు. జ్ఞాన సాగరము కాదు, స్థూల సాగరము. విదేశీయులు ఇలా చేస్తారు కదా? లేదా, ఈ రోజు చాలా ఒంటరిగా అనిపిస్తుంది, ఎందుకో తెలియదు అని అంటారు. మరి తండ్రి యొక్క కంబైండ్ రూపము ఎక్కడికి వెళ్ళింది? వేరు చేసేసారా? కంబైండ్ నుండి వేరు అయిపోయారు, దీనిని ప్రేమ అంటారా? కనుక ఏ విధమైన మూడ్ అయినా - ఒకటేమో మూడ్ ఆఫ్ అవ్వటము, ఇదైతే పెద్ద విషయము, కానీ మూడ్ మారటము అనేది కూడా కరక్ట్ కాదు. మూడ్ ఆఫ్ అయ్యేవారైతే చాలా రకరకాల ఆటలు చూపిస్తారు, బాప్ దాదా చూస్తూ ఉంటారు, పెద్దవారికి చాలా ఆటలు చూపిస్తారు లేక తమ సహచరులకు చాలా ఆటలు చూపిస్తారు. ఇటువంటి ఆటలు ఆడకండి ఎందుకంటే బాప్ దాదాకు పిల్లలందరిపై ప్రేమ ఉంది. ఎవరైతే విశేషంగా నిమిత్తులుగా ఉన్నారో, వారు బాబా సమానంగా అవ్వాలి, మిగిలినవారు అయినా, అవ్వకపోయినా పర్వాలేదు అని బాప్ దాదా ఇలా కోరుకోరు. అందరినీ సమానంగా తయారుచేయాల్సిందే అనుకుంటారు, ఇదే బాప్ దాదా యొక్క ప్రేమ. మరి ప్రేమకు బదులు ఇవ్వటం వస్తుందా లేక ఆటలాడుతూ బదులు ఇస్తారా? ఒక్కోసారి ఆటలు చూపిస్తారు మరియు ఒక్కోసారి సమానంగా అయ్యి చూపిస్తారు. ఇప్పుడు ఆ సమయం సమాప్తమైపోయింది.

ఇప్పుడు డైమండ్ జూబ్లీ జరుపుకుంటున్నారు కదా? మామూలుగా కూడా 60 సంవత్సరాల తర్వాత వానప్రస్థము మొదలవుతుంది. కావున ఇప్పుడు చిన్న పిల్లలు కారు, ఇప్పుడు వానప్రస్థులు అనగా అన్నీ తెలిసినవారు, అనుభవీ ఆత్మలు, నాలెడ్జ్ ఫుల్, పవర్ ఫుల్, సక్సెస్ ఫుల్ అయినవారు. ఎలాగైతే సదా నాలెడ్జ్ ఫుల్ గా ఉన్నారో, అలానే పవర్ ఫుల్ గా మరియు సక్సెస్ ఫుల్ గా కూడా ఉన్నారు కదా? అప్పుడప్పుడు ఎందుకు సక్సెస్ ఫుల్ అవ్వరు, దానికి కారణమేమిటి? సఫలత మన జన్మ సిద్ధ అధికారం అన్నప్పుడు మరి అధికారం ప్రాప్తించడంలో, అనుభవం అవ్వటంలో లోపం ఎందుకు ఉంటుంది? కారణమేమిటి? బాప్ దాదా ఏమి చూసారంటే - మెజారిటీ తమ బలహీన సంకల్పాలను ముందే ఇమర్జ్ చేసేస్తారు - అవుతుందో లేదో తెలియదు అని అనుకుంటారు! తమ ఈ బలహీన సంకల్పాలే ప్రసన్నచిత్తులుగా కాకుండా ప్రశ్నచిత్తులుగా చేస్తాయి. అవుతుందో అవ్వదో? ఏమవుతుందో? ఏమో తెలియదు... ఈ సంకల్పాలు అడ్డుగోడలా అవుతాయి, మరియు సఫలత ఆ గోడ లోపల దాగిపోతుంది. నిశ్చయబుద్ధి విజయీ... మీ స్లోగన్ ఇదే కదా! ఈ స్లోగన్ ఇప్పటిదే, భవిష్యత్తులోనిది కాదు, వర్తమానముదే అన్నప్పుడు సదా ప్రసన్నచిత్తులుగా ఉండాలా లేక ప్రశ్నచిత్తులుగానా? కావున మాయ మీ బలహీన సంకల్పాలు అనే వలను పరుస్తుంది, మరియు మీ

వలలోనే మీరు చిక్కుకుపోతారు. నేను విజయీనే - అన్నదానితో ఆ బలహీన సంకల్పాల వలను సమాప్తం చేయండి. అందులో చిక్కుకోకండి, దానిని సమాప్తం చేయండి. సమాప్తం చేసే శక్తి ఉందా? నెమ్మది-నెమ్మదిగా చేయకండి, ఒక్కసారిగా ఒక్క క్షణంలో చేయండి. ఈ వలను పెరగనివ్వకండి. ఒకవేళ ఈ వలలో ఒక్కసారి చిక్కుకున్నా సరే, దాని నుండి బయటపడటం చాలా కష్టమవుతుంది. విజయము నా జన్మసిద్ధ అధికారము, సఫలత నా జన్మసిద్ధ అధికారము. ఈ జన్మసిద్ధ అధికారము, పరమాత్మ ఇచ్చిన జన్మసిద్ధ అధికారము, దీనిని ఎవ్వరూ లాక్కోలేరు - ఇటువంటి నిశ్చయబుద్ధి కలవారు సదా ప్రసన్నచిత్తులుగా సహజంగా మరియు స్వతహాగా ఉంటారు. శ్రమించాల్సిన అవసరం కూడా ఉండదు.

అసఫలతకు రెండవ కారణము ఏమిటి? సమయము, సంకల్పాలు, సంపద - అన్నింటినీ సఫలం చేసుకోండి అని మీరు ఇతరులకు కూడా చెప్తారు. కావున సఫలం చేయటము అనగా సఫలతను పొందటము. సఫలం చేయటమే సఫలతకు ఆధారము. ఒకవేళ సఫలత లభించటం లేదంటే తప్పకుండా ఏదో ఒక ఖజానాను సఫలం చేయలేదు, అందుకే సఫలత లభించలేదు. ఖజానాల లిస్ట్ అయితే తెలుసు కదా, కనుక చెక్ చేసుకోండి - ఏ ఖజానాను సఫలం చేయలేదు, వ్యర్థంగా పోగొట్టుకున్నాను? అప్పుడు స్వతహాగానే సఫలత ప్రాప్తిస్తుంది. సఫలం చేయండి మరియు సఫలతను పొందండి - అనేది వారసత్వము కూడా మరియు వరదానము కూడా. మరి సఫలము చేయడము వస్తుందా, రాదా? మరి సఫలత లభిస్తుందా? సఫలం చేయటము బీజము మరియు సఫలత అనేది ఫలము. ఒకవేళ బీజం బాగుంటే ఫలం లభించకపోవటము అనేది జరగనే జరగదు. సఫలం చేయటము అనే బీజములో లోపం ఉంది కావుననే సఫలత అనే ఫలం లభించదు. మరి ఏమి చెయ్యాలి? సదా ప్రసన్నత యొక్క పర్సనాలిటీలో ఉండండి. ప్రసన్నచిత్తులుగా ఉన్నట్లయితే చాలా మంచి అనుభవాలను పొందుతారు. మామూలుగా కూడా ఎవరైనా ప్రసన్నచిత్తులను చూసినప్పుడు ఎంత బాగా అనిపిస్తుంది! వారి సాంగత్యంలో ఉండటము, వారితో మాట్లాడటము, కూర్చోవటము ఎంత బాగా అనిపిస్తుంది! అదే ఎవరైనా ప్రశ్నచిత్తులు వస్తే విసుగు అనిపిస్తుంది. కనుక ఈ లక్ష్యాన్ని పెట్టుకోండి - ఎలా తయారవ్వాలి? ప్రశ్నచిత్తులుగా కాదు, ప్రసన్నచిత్తులు.

ఈ రోజు సీజన్ యొక్క చివరి రోజు, చివరిలో ఏం చేస్తారు? ఏదైనా యజ్ఞాన్ని రచించినప్పుడు కూడా చివరిలో ఏం చేస్తారు? స్వాహ్ చేస్తారు. మరి మీరేం చేస్తారు? ప్రశ్నచిత్తాన్ని స్వాహ్ చేయండి. ఇది ఎందుకు జరుగుతుంది? ఏం జరుగుతుంది?... ఇలా అనకూడదు. మీరు నాలెడ్జ్ ఫుల్ కదా కావున ఎందుకు, ఏమిటి అనేది వద్దు. కావున ఈ రోజు నుండి ఈ వ్యర్థ ప్రశ్నలు స్వాహ్. మీ సమయం కూడా పోదుపు అవుతుంది మరియు ఇతరులు సమయం కూడా పోదుపు అవుతుంది. ఇది ఎందుకు? ఇదేమిటి? ఇది ఎలా? అని దాదీల సమయము కూడా వీటిలో పోతుంది. కనుక మీ సమయాన్ని మరియు ఇతరుల సమయాన్ని పోదుపు చేయండి. పోదుపు ఖాతాను జమ చేసుకోండి. అప్పుడిక 21 జన్మలు ప్రశాంతంగా తినండి, త్రాగండి, ఆనందించండి, అక్కడ జమ చేసుకోవాల్సిన అవసరం లేదు. మరి స్వాహ్ చేసారా? లేక ఆలోచిస్తారా? ఆలోచించాలంటే ఆలోచించుకోండి. ఇది ఎలా అవుతుంది, ఇది చేయగలనా లేదా... అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. ఒక్క నిమిషంలో ఆలోచించుకోండి, ఈ పనిని ఖచ్చితంగా చేయండి. మిమ్మల్ని మీరు ఎన్ని ప్రశ్నలు అడగాలనుకున్నా ఒక్క నిమిషంలో అడిగేయండి. అడిగేసారా? స్వాహ్ కూడా చేసారా లేక కేవలం ప్రశ్నలే అడిగారా? ఇక ముందు కోసం ప్రశ్నలు సమాప్తం. (ఒక నిమిషం సైలెన్స్ తర్వాత) సమాప్తం చేసారా? (హాజీ) ఊరికే అలా హాజీ అనటం కాదు. ప్రశ్నచిత్తులుగా అవ్వటము అనగా వ్యాకులపడటము మరియు ఇతరులను వ్యాకులపర్చటము అన్న బహుకాలపు అనుభవం ఉంది కదా? ఈ అనుభవము మంచిగా ఉంది కదా? కనుక మీ నిశ్చయం మరియు జన్మసిద్ధ అధికారపు గౌరవంలో ఉంటే వ్యాకులత చెందరు. ఈ గౌరవము నుండి దూరమైనప్పుడు వ్యాకులత చెందుతారు. అర్థమైందా! బాగా అర్థమైందా లేక ఇప్పుడేమో - అర్థమైంది అని చెప్పి, మళ్ళీ విదేశానికి వెళ్ళిన తర్వాత కష్టమంటారా? అలా అనరు కదా? అచ్ఛా.

ఒక్క క్షణంలో అశరీరిగా అవ్వటము - ఈ పాఠం పక్కాగా ఉందా? ఇప్పుడిప్పుడే విస్తారములో, ఇప్పుడిప్పుడే సారములో ఇమిడిపోండి. (బాప్ దాదా డ్రిల్ చేయించారు) అచ్ఛా - ఈ అభ్యాసాన్ని సదా తోడుగా పెట్టుకోండి.

నలువైపులా ఉన్న ప్రశ్నచిత్తుల నుండి పరివర్తన అయ్యే వారందరికీ, సదా ప్రసన్నచిత్త పర్సనాలిటీ కల శ్రేష్ఠాత్మలకు, సదా తమ విజయము మరియు జన్మ సిద్ధ అధికారం యొక్క స్మృతిలో ఉండేవారికి, స్మృతి స్వరూప విశేషాత్మలకు, సదా సఫలం చేయటం ద్వారా సహజంగా సఫలతను అనుభవం చేసేవారికి, తండ్రికి సమీపంగా ఉండే ఆత్మలకు బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు నమస్తే. నలువైపులా డబుల్ విదేశీయులైన 10 సంవత్సరాల పిల్లలు ఎవరైతే

ఉన్నారో, వారికి కూడా విశేష అభినందనలు మరియు ప్రియస్మృతులు.

దాదీలతో:- పరివారము యొక్క శిరోకిరీటాలైన నిమిత్త ఆత్మల కొరకు బాప్ దాదాకు సదా ఈ సంకల్పము ఉంటుంది - ''సదా జీవిస్తూ ఉండండి, ఎగురుతూ ఉండండి మరియు ఎగిరేలా చేస్తూ ఉండండి''. మీ యోగము యొక్క తపస్య శక్తితో శరీరాలనైతే నడిపిస్తున్నారు కానీ మీకంటే కూడా ఎక్కువగా బాప్ దాదాకు చింత ఉంటుంది, అందుకే సమయానుసారంగా ఇప్పుడు ఎక్కువ వేగంగా తిరగకండి. ప్రశాంతంగా వెళ్ళండి మరియు రండి. ఎందుకంటే ప్రపంచంలోని పరిస్థితులు కూడా వేగంగా మారుతున్నాయి, అందుకే బాప్ దాదా సేవ చేయడానికి వద్దు అని చెప్పడం లేదు, కానీ బ్యాలెన్స్. అందరి ప్రాణాలు మీ శరీరాలలో ఉన్నాయి, తనువు బాగుంటే సేవ కూడా బాగా జరుగుతూ ఉంటుంది కనుక సేవను బాగా చేయండి కానీ ఎక్కువ కష్టపెట్టకండి, కొద్దిగా చేయండి. ఎక్కువ కష్టపెడితే ఏమవుతుంది? బ్యాటరీ స్లో అయిపోతుంది, అందుకే ఇప్పటి నుండే బ్యాలెన్స్ పెట్టడం అవసరము. ఈ సంవత్సరమైతే చేసేద్దాము, వచ్చే సంవత్సరానికి ఏమవుతుందో తెలియదు అని ఆలోచించకండి, అలా కాదు. జీవించాలి మరియు ఎగిరేలా చేయాలి. ఇప్పుడైతే మీ పాత్ర ఉంది కదా? కనుక మీ పాత్రను అర్థం చేసుకుని శ్రమించండి కానీ బ్యాలెన్స్ పెడుతూ శ్రమించండి. సరేనా. వేగంగా చేయకండి, రెండు రోజులు ఇక్కడ ఉంటే మూడో రోజు అక్కడ ఉండటం, అలా కాదు. ఇప్పుడు సమయము అది కాదు. అటువంటి సమయం వచ్చినప్పుడు ఒకే రోజులో నాలుగు-నాలుగు స్థానాలకు కూడా వెళ్ళవలసి ఉంటుంది, కానీ ఇప్పుడు కాదు. అచ్ఛా!

వరదానము:- దివ్య గుణాల ఆహ్వానము ద్వారా సర్వ అవగుణాల ఆహుతిని ఇచ్చే సంతుష్ట ఆత్మ భవ

ఏ విధంగా దీపావళి నాడు విశేషంగా శుభ్రత మరియు సంపాదన గురించి అటెన్షన్ పెడతారో, అదే విధంగా మీరు కూడా అన్ని రకాల శుభ్రత మరియు సంపాదన యొక్క లక్ష్యాన్ని పెట్టుకుని సంతుష్ట ఆత్మలుగా అవ్వండి. సంతుష్టత ద్వారానే సర్వ దివ్య గుణాలను ఆహ్వానించగలరు, అప్పుడిక అవగుణాల ఆహుతి స్వతహాగానే జరుగుతుంది. లోపల ఏవైతే బలహీనతలు, లోపాలు, నిర్బలత, కోమలత్వము ఉండిపోయాయో, వాటిని సమాప్తం చేసి ఇప్పుడు కొత్త ఖాతాను ప్రారంభించండి మరియు కొత్త సంస్కారాలనే కొత్త వస్త్రాలను ధారణ చేసి సత్యమైన దీపావళిని జరుపుకోండి.

స్లోగన్:- తండ్రికి ఆజ్ఞాకారులుగా అయి ఉన్నట్లయితే గుప్తమైన దీవెనలు సమయానికి సహాయం చేస్తూ ఉంటాయి.